మహా సిటీ
# నమస్తే NRI .నెట్
World Digital News Portal For NRI Telugus
ఆగస్టు, 2022 సంపుటి 12 , సంచిక 3
www.namastenri.net




ఫిలడెల్ఫియా కన్వెన్షన్ సెంటర్‌లో తానా బృందం 9వ పేజీలో...




కామన్వెల్త్ గేమ్స్ లో భారత్ కు పతకాల పంట 4వ పేజీలో...


3వ పేజీలో...

పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన సీఎం కేసీఆర్ 6వ పేజీలో...




ప్రకృతి ఒడిలో సేదతీర్చే త్రిపుర ఫామ్ లాండ్ " ఇన్ లాండ్ 14వ పేజీలో...



సమంత, పూజా హెగ్డే సినిమాల నిర్మాతలు 12వ పేజీలో...

# TRIPURA CONSTRUCTIONS

## EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME





**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.


TRIPURA Landmark-III
Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.






**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.




**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40+ acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**
















## RAAGA - THE TUNE OF LIFE

Raaga, a stunning new age luxury villas project developed by Radhey Constructions Pvt Ltd in Hyderabad, India. This landmark residential project comprises of 292 exceptionally well-planned villas with backyards, spread across a 28-acre lush green community. Designed to bring you an opulent and unparalleled lifestyle, this new age project entails several enticing features such as spacious vaastu-compliant floor plans, plush interiors, reflexology gardens and over 36,000 sqft of world-class amenities.

**RERA NO P01100004172**

hmda TREDA

BOOK YOUR VILLA

Scan To Chat

+91 9100 53 53 53
+91 9100 39 99 35

నమస్తే NRI .నెట్



# కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు పతకాల పంట

బర్మింగ్‌హామ్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2022 పోటీల్లో ఇండియా క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. మహిళలు, పురుషుల సింగిల్స్ లో పి.వి.సింధు, లక్ష్యసేన్ స్వర్ణం గెలుచుకున్నారు. ఇక.. సాత్విక్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి కూడా బ్యాడ్మింటన్‌లో మూడో భారత స్వర్ణాన్ని గెలుచుకున్నారు. దీంతో పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానానికి చేరుకుంది. 61 పతకాలు సాధించింది. వీటిలో 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్య పతకాలు. కాగా, 72 దేశాలు పాల్గొన్న ఈ క్రీడా సంబరంలో ఇండియా నాలుగో స్థానంలో నిలవడం, తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటి స్వర్ణాలు సాధించడంపై ముఖ్యమంత్రి కేసీఆర్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ కీర్తిని యావత్ ప్రపంచం నలుదిశలా చాటిచెప్పిన వారిని అభినందిస్తున్నారు.





కిడాంబి శ్రీకాంత్.. దీపికా పల్లికల్.. నిఖత్ జరీన్ అన్నంతనే గుర్తు పట్టేయొచ్చు. కానీ.. ఎల్డోస్ పాల్.. భవినా బెన్ పటేల్.. అబ్దుల్లా అబూబాకర్.. సొనాల్ బెన్ మనూభాయ్ పటేల్.. ఇలాంటి పేర్లు చాలామంది ఇప్పటివరకు విని ఉండరు. కానీ వీరంతా దేశ ప్రతిష్ఠను పెంచేందుకు ఎంతో కృషి చేసి విజయాన్ని సాధించారు. అంతర్జాతీయ వేదిక మీద కామన్వెల్త్ గేమ్స్‌లో వీరంతా భారత కీర్తి పతాకాన్ని ఎగురవేసి పతకాల పంట పండించారు. కామన్వెల్త్ గేమ్స్ లో భారత అథ్లెట్ సభ్యులు తమ సత్తా చాటారు. ఈ ఒక్కరోజులోనే ఏకంగా 13 పతకాలు రాగా.. వాటిల్లో ఐదు స్వర్ణ పతకాలు కావటం విశేషంగా చెప్పాలి. అందుకే పేర్లు పెద్దగా పరిచయం లేని.. మీడియాలో పెద్దగా కనిపించని వీరందరికి దేశ ప్రజలంతా థ్యాంక్స్ చెప్పాల్సిందే. వీరి పేర్లు మిగిలిన వారికి భిన్నంగా.. విజేతలన్న విషయాన్ని మర్చిపోకూడదు. దేశంలో క్రికెట్ తప్పించి మరే క్రీడకు పెద్దగా ఆదరణ లేదు. లియాండర్ పేస్.. మహేశ్ భూపతి.. సానియా మీర్జా వల్ల టెన్నిస్ కు.. సైనా నెహ్వాల్.. సింధూరి..కిడాంబి శ్రీకాంత్ లాంటి వారి కారణంగా బ్యాడ్మింటన్ క్రీడలకు ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం లభిస్తోంది. ఇప్పుడు భారత అథ్లెట్లు కామన్వెల్త్ క్రీడల్లో అదరగొట్టేసిన వైనం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తాజాగా పతకాల పంట పండించిన క్రీడాకారులు.. వారు ఆడే క్రీడ ఏమిటన్నది చాలామందికి తెలీదు. వీరు సాధించిన విజయం నేపథ్యంలో మనం వారికి సంబంధించిన వివరాల్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. బాగా పరిచయం ఉన్న పేర్లను చివర్లో చెప్పి.. పెద్దగా పరిచయం లేని.. ప్రాచుర్యం లభించని పేర్లకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇలా చూసినప్పుడు.. ఎల్డోస్ పాల్.. అబ్దుల్లా అబూబాకర్ ల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఎందుకంటే వీరిద్దరూ తమ ఆటతో హిస్టరీ క్రియేట్ చేశారు. వీరిద్దరూ ట్రిపుల్ జంప్ క్రీడను ఆడుతుంటారు. ఈసారి వీరు సాధించిన అరుదైన రికార్డు గురించి తెలిసినంతనే వావ్ అనకుండా ఉండలేం. ఇంతకు ముందు జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో ట్రిపుల్ జంప్ లో భారత్ నాలుగు పతకాల్ని సాధించింది. అయితే.. ఎప్పుడూ కూడా మనోళ్లు ఇద్దరు మొదటి.. రెండో స్థానాల్లో నిలిచింది లేదు. ఈసారి అలాంటి పరిస్థితి చోటు చేసుకోవటం విశేషం. భవినా బెన్ పటేల్ విషయానికి వస్తే ఆమె భారత స్టార్ పారా టీటీ క్రీడాకారిణి. కామన్వ ల్త్ పోటీల్లో భాగంగా జరిగిన మహిళల సింగిల్స్ లో స్వర్ణాన్ని సాధించింది. 35 ఏళ్ల భవినా టోక్యో పారాలింపిక్స్ లో రజతం నెగ్గింది. మహిళా సింగిల్స్ కేటగిరిలో సొనాల్ బెన్ మనూభాయ్ పటేల్ కాంస్యాన్ని సొంతం చేసుకుంది. బాక్సింగ్ విభాగంలో బాక్సర్లు అమిత్ పంగల్.. నీతూ ఘంగాస్ లు పసిడి పతకాల్ని సొంతం చేసుకున్నారు. పురుషుల 51 కేజీల విభాగంలో అమిత్ పసిడిని సొంతం చేసుకోగా.. 48 కేజీల కేటగిరిలో 21 ఏళ్ల నీతూ ఘంగాస్ తొలిసారి కామన్వెల్త్ పోటీల్లో పాల్గొంటున్న ఆమె తన పవర్ ఫుల్ పంచ్ లతో 2019 ప్రపంచ చాంపియన్ షిప్ కాంస్య పతక విజేతను ఓడించటం విశేషం.








బ్యాడ్మింటన్ పోటీల్లో పీవీ సింధు.. లక్ష్యసేన్.. డుబల్స్ లో సాత్విక్ - చిరాగ్ జోడి ఫైనల్స్ కు దూసుకెళ్లగా.. కిడాంబి శ్రీకాంత్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నారు. తెలుగమ్మాయ్.. తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్ మరోసారి అంతర్జాతీయ వేదిక మీద మెరిసారు. ఈ మధ్యనే ప్రపంచ చాంపియన్ గా నిలిచిన ఆమె కామన్‌వెల్త్ పోటీల్లో తన సత్తా చాటింది. మహిళల 50 కేజీల విభాగంలో తన ప్రత్యర్థిని వరుస పంచ్ లతో హడలెత్తించింది. అదెంతగా అంటే.. కేవలం తొమ్మిదంటే తొమ్మిది నిమిషాలు ముగిసేసరికి.. విజేతగా ఆమెను ప్రకటించాల్సి వచ్చింది. ఆమె ఎంత అద్భుతంగా ఆడిందన్న దానికి ఇదే పెద్ద నిదర్శనంగా చెప్పొచ్చు.

# వైజాగ్‌లో వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు విజయవంతం

విశాఖ నగరంలో ఇటీవల జరిగిన 'వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సు' విజయవంతంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ ఆస్ట్రేలియా (డబ్ల్యూఏ) మధ్య పెట్టుబడులే లక్ష్యంగా జరిగిన ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ఐటీ–పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొన్నారు. పశ్చిమ ఆస్ట్రేలియా తరఫున డిప్యూటీ ప్రీమియర్ రోజర్ కుక్, అంతర్జాతీయ విద్య, కల్చరల్ మంత్రి డేవిడ్ టెంపుల్‌మేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా.. ఏపీని సిస్టర్ స్టేట్‌గా గుర్తించ డంతోపాటు ఈ బంధాన్ని మరింత బలోపేతం చేయడం.. పెట్టుబడులు పెట్టేందుకు సాంకేతిక సహకారం, నైపుణ్యం అందించే అంశాలపై ఇరు ప్రాంతాల ప్రతినిధులు చర్చించారు. ముందుగా.. పరిశ్రమలు, అంతర్జాతీయ విద్య, గనులు మొదలైన అంశాలపై వేర్వేరుగా సెషన్లు నిర్వహిం చారు. ఏపీ, ఆస్ట్రేలియాలో ఉన్న అవకాశాలపై చర్చించారు. అనంతరం జరిగిన వ్యూహాత్మక సదస్సులో పలు అంశాలపై పరస్పర అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ)లు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు బుగ్గన, గుడివాడతో పాటు ఆస్ట్రేలియా ప్రతినిధి రోజర్ కుక్ మాట్లాడారు.





రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కోసం కృషిచేస్తున్నారని, స్కిల్ డెవలప్‌మెంట్ జరిగితే.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందుకే మల్టీనేషనల్ ఏజెన్సీల సహకారంతో అడుగులు వేస్తున్నాం. అంతర్జాతీయ విద్య విషయంలోనూ రాష్ట్రం పురోగమించింది. గడిచిన మూడేళ్ల నుంచి రాష్ట్ర జీడీపీ రేటు వృద్ధి చెందుతోంది. వాణిజ్య రంగంలో ఎప్పటికప్పుడు మౌలిక సదుపాయాలు ఆధునీకరించుకుంటూ అడుగులు వేస్తున్నామని చెప్పారు. మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. అన్ని రంగాల్లోనూ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై దృష్టిసారించామన్నారు. సోదర రాష్ట్రంతో కలిసి పనిచేసి చరిత్ర సృష్టించేందుకు, సరికొత్త ఆలోచనల్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నందుకు చాలా సంతోషిస్తున్నామని రోజర్‌కుక్ అన్నారు. ఈ సదస్సుతో రెండు ప్రభుత్వాల మధ్య బంధం మరింత బలోపేతం అవుతుంది. అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ రంగానికి ఏపీ నిలయంగా ఉంది. పాడి, మత్స్య సంపద, ఆక్వాకల్చర్ రంగాల్లో ఇక్కడ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రపంచంలోనే ప్రముఖ పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ విద్య, పరిశోధనల్లో అవకాశాలను అందిస్తుండటం విశేషం. ప్రస్తుతం చేసుకున్న ఒప్పందాలతో ఇరు దేశాలు అనేక రంగాలలో అవకాశాలను పెంపొందించుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌తో సుసంపన్నమైన భవిష్యత్తును పశ్చిమ ఆస్ట్రేలియా కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు.

## ఎన్నారైలకు మేలు చేకూర్చేలా ఆర్‌బిఐ నిర్ణయం

ఎన్నారైలు సైతం స్వదేశంలోని కుటుంబ సభ్యుల తరఫున యుటిలిటీ బిల్లులు, విద్యా రుసుమును భారత్ బిల్ పేమెంట్ వ్యవస్థ (బీబీపీఎస్) ద్వారా చెల్లించే వెసులుబాటు త్వరలోనే అందుబాటులోకి రానుంది. ద్రవ్య పరపతి విధాన సమీక్షలో భాగంగా ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. విద్యుత్, గ్యాస్, డీటీహెచ్ వంటి యుటిలిటీ బిల్లుల చెల్లింపుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికే బీబీపీఎస్. ఈ ఇంటరాపరబుల్ ప్లాట్‌ఫామ్ ద్వారా బిల్లు చెల్లింపులకు 20,000కు పైగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ వేదిక ద్వారా నెలకు 8 కోట్లకు పైగా చెల్లింపు లావాదేవీలు జరుగుతున్నాయి. త్వరలోనే బీబీపీఎసను విదేశాల నుంచి బిల్లు చెల్లింపులను స్వీకరించే వ్యవస్థగా ఆధునీకరించాలని ప్రతిపాదించినట్లు ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. తద్వారా సీనియర్ సిటిజన్లకు అధిక ప్రయోజనం చేకూరనుంది. ఎందుకంటే, లక్షలాది మంది భారత యువతీ యు–వకులు విదేశాల్లో స్థిరపడ్డారు. ఆర్‌బీఐ తాజా ప్రతిపాదనతో స్వదేశంలోని వారి తల్లిదండ్రుల యుటిలిటీ బిల్లు చెల్లింపుల ప్రక్రియ మరింత సులుభం కానుంది.

## భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ యూయూ లలిత్



భారత సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్ (యు.యు.లలిత్) నియమితులయ్యారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్.ఎన్.వి. రమణ ఈ నెల 26న పదవీ విరమణ చేయనుండటంతో తన స్థానంలో జస్టిస్ యు.యు.లలిత్ పేరును ఆయన సిఫారసు చేసిన విషయం తెలిసిందే. దీంతో యు.యు.లలిత్‌ను భారత 49వ సీజేఐగా నియామకానికి సంబంధించిన దస్త్రంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ సంతకం చేశారు. అయితే ప్రస్తుత సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ చేసిన మరుసటి రోజే ఆగస్టు 27న యు.యు. లలిత్ నూతన సీజేగా బాధ్యలు చేపట్టనున్నట్టు కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే, ఆయన కేవలం మూడు నెలలకన్నా తక్కువ సమయమే సీజేగా కొనసాగనున్నారు. నవంబర్ 8తో జస్టిస్ యు.యు.లలిత్‌కు 65 ఏళ్లు పూర్తి కానుండటమే అందుకు కారణం. 1957 నవంబర్ 9న జన్మించిన లలిత్ జూన్ 1983లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 1985 డిసెంబర్ వరకు బాంబే హైకోర్టులో పని చేశారు. ఆపై ఢిల్లీలో సేవలు అందిస్తూ 2004లో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు జడ్జిగా బార్ ఆయనను సిఫార్సు చేయకముందు సీబీఐ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేశారు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:12 August : 2022 Issue: 3

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన సీఎం కేసీఆర్



తెలంగాణ స్టేట్ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. అంతకు ముందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్దకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు ద్విచక్ర వాహనాలతో పోలీసులు స్వాగతం పలికారు. అనంతరం హెూంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డి, సీఎస్ సోమేశ్‌కుమార్‌తో కలిసి సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ శిలాఫలకం వద్ద పూజలు చేసి, ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీఎం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేటషన్ చైర్మన్ కోలేటి దామోదర్, సీపీ సీవీ ఆనంద్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేశదేశాల్లోని ఎన్నారైల మాట ఇదే...

# కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాలి....

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 8 ఏండ్ల స్వల్పకాలంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అద్భుతంగా పురోగమిస్తున్నదని, అన్ని రంగాల్లో దేశానికి తెలంగాణ రోల్ మాడల్‌గా నిలిచిందని ఎన్నారైలు పేర్కొంటూ, జాతీయ రాజకీయాల్లో కూడా కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారు. టీఆర్‌ఎస్ ఎన్నారై సెల్ యూరప్, ఆసియా, ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాల్లో ఏర్పాటు చేసిన వివిధ సమావేశాల్లో తెలంగాణ మాడల్ దేశానికి అవసరమనే అభిప్రాయాన్ని ఎన్నారైలు వ్యక్తం చేశారు. ప్రవాస తెలంగాణీయులే కాకుండా గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ప్రవాస భారతీయులు సైతం సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అమితాసక్తిని చూపుతున్నారు.




ఇటీవల జరిగిన ఆటా సభల్లో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు రాష్ట్రంలో చేపట్టిన రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలపై విస్తృతంగా చర్చించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచిన వైనాన్ని ఎన్నారైలు ప్రస్తావించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ దక్షత, ముందుచూపు దేశానికి అవసరమని ఎన్నారైలు ముక్తకంఠంతో తీర్మానిస్తున్నారు. అలాగే దేశమంతా కరెంట్ కటకటలతో కకావికలం అవుతుంటే ఒక్క తెలంగాణలో మాత్రమే నిరంతరాయ విద్యుత్తు అందించటం వంటి సాహసోపేత కార్యాచరణ దేశానికి అవసరమని గుజరాత్‌కు చెందిన ఎన్నారైలు ఇటీవల యూరప్‌లో టీఆర్‌ఎస్ ఎన్నారై శాఖ నిర్వహించిన సమావేశంలో కీర్తించారు.

దేశంలో మరే పార్టీకి లేనంత ప్రజాబలం, పార్టీ బలం టీఆర్‌ఎస్‌కే ఉన్నాయని ఎన్నారైలు భావిస్తున్నారు. టీఆర్‌ఎస్ పార్టీని కేవలం తెలంగాణకు పరిమితమైన పార్టీగా ఎన్నారైలు భావించటం లేదని ఇటీవల వివిధ దేశాల్లో టీఆర్‌ఎస్ ఎన్నారై సెల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల నిర్వహించిన సమావేశాలే నిరూపించాయి.




REACH NRI TELUGUS COMMUNITY THROUGH

నమస్తే NRI

THE GLOBAL DIGITAL NEWS PAPER FOR NRIs.



AMERICA - SINGAPORE - DUBAI - MALAYSIA - UK- AUSTRALIA - GULF

Advertise with us to Reach NRIs , Ph.9059894912, 9440566702

## 7 వ అమెరికా తెలుగు సంబరాల కోసం నాట్స్ సన్నాహాలు

# తొలి సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన నాట్స్

అమెరికాలోని ప్రముఖ తెలుగు సంఘాలలో ఒకటైన ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్.. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి జరిపే అమెరికా తెలుగు సంబరాలను ఈ సారి న్యూజెర్సీ వేదికగా ఘనంగా జరిపేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే 7 వ అమెరికా తెలుగు సంబరాల కోసం తొలి సన్నాహక సమావేశాన్ని న్యూజెర్సీలో నిర్వహించింది. ఈ సారి సంబరాలు ఎలా ఉండాలి..? తెలుగువారు అధికంగా ఉండే న్యూజెర్సీలో ఎంత మంది ఈ సంబరాలకు వస్తారు..? సంబరాలకు ఏర్పాట్లు ఎలా చేయాలనే దానిపై ఈ సమావేశంలో చర్చించారు. నాట్స్ అమెరికా తెలుగు సంబరాల కమిటీ కన్వీనర్ శ్రీధర్ అప్పసానితో పాటు నాట్స్ ఛైర్ విమెన్ అరుణ గంటి, నాట్స్ బోర్డు సెక్రటరీ శ్యామ్ నాళం, నాట్స్ బోర్డ్ డైరెక్టర్లు చంద్రశేఖర్ కొణిదెల, వంశీ వెనిగళ్ల, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ (మీడియా) మురళీ కృష్ణ మేడిచెర్ల, నేషనల్ కోఆర్డినేటర్ సురేశ్ బొల్లు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ గురు దేసు, న్యూజెర్సీ టీమ్ సభ్యులు వంశీ కొప్పురావూరి, అరుణ్ శ్రీరామ్, బసవ శేఖర్, పున్నా సూర్యదేవర, శరత్ వేట తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నాట్స్ మాజీ ఛైర్మన్ శ్యాం మద్దాలి, నాట్స్ మాజీ ప్రెసిడెంట్ గంగాధర్ దేసు, మాజీ బోర్డ్ డైరెక్టర్ రాజేంద్ర అప్పలనేని టీఎఫ్ఏఎస్ ప్రెసిడెంట్ మధు రాచకుళ్ల తో పాటు, టీఎఫ్ఏఎస్ ఎగ్జిక్యూటివ్ టీమ్, టీఏజీడీవీ ప్రెసిడెంట్ రెహమాన్ తో పాటు ఆయన ఎగ్జిక్యూటివ్ టీమ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. రమేష్ మాగంటి, భాస్కర్ భూపతి, సుధాకర్ ఉప్పల, ప్రసాద్ కునిశెట్టి, కవిత తోటకూర తో పాటు అనేక మంది తెలుగు సంఘాల నాయకులు ఈ కీలక సమావేశంలో తమ అనుభవాలను వివరించడంతో పాటు.. విలువైన సలహాలు, సూచనలు అందించారు. స్థానిక కళాకారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, నాట్స్ నినాదమైన భాషే రమ్యం సేవే గమ్యం కు తగ్గట్టుగా ఈ 7 వ సంబరాలను ప్రత్యేకంగా రూపు దిద్దటానికి నడుము బిగించి తనతో కలిసి అందరూ ఒకే త్రాటిపై నడిచి అంబరాన్ని అంటేలా చేసి చూపిద్దామని శ్రీధర్ అప్పసాని పిలుపునిచ్చారు.



## హైదరాబాద్ విద్యార్థికి రూ.1.30 కోట్ల స్కాలర్‌షిప్



హైదరాబాద్‌కు చెందిన 18 ఏళ్ల వేదాంత్ ఆనంద్‌వాడే విద్యార్థికి అమెరికాలోని ప్రముఖ కేస్ వెస్ట్రన్ రిజర్వ్ విశ్వవిద్యాలయం బ్యాచిలర్ డిగ్రీ చదివేందుకు రూ. 1.30 కోట్ల స్కాలర్‌షిప్ ఆఫర్ చేసింది. దీనికి సంబంధించిన అంగీకార ప్రతాన్ని, స్కాలర్‌షిప్ లేఖను యూనివర్సిటీ ఆనంద్‌వాడేకు పంపించింది. గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఐసీఎస్ఈ సిలబస్‌తో 12వ తరగతిని పూర్తి చేసిన ఆనంద్‌వాడే ఇప్పుడు అగ్రరాజ్యంలో న్యూరోసైన్స్ చదవనున్నాడు. విద్యావకాశాలు, శిక్షణ ద్వారా భవిష్యత్తు తరం నాయకులను తీర్చిదిద్దే జాతీయ స్వచ్ఛంద సంస్థ డెక్సెరిటీ గ్లోబల్ అతన్ని గుర్తించి తగిన మార్గదర్శకం చేసింది. ఈ సందర్భంగా ఆనంద్‌వాడే మాట్లాడుతూ.. ఇంత గొప్ప అవకాశం లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశాడు. వైద్య శాస్త్రంలో కేస్ వెస్ట్రన్ రిజర్వ్ వర్సిటీ ప్రపంచంలోనే 16వ ర్యాంకులో ఉందని తెలిపాడు. ఇప్పటివరకు 17 మంది నోబెల్ పుస్కార గ్రహీతలను అందించిన విషయాన్ని గుర్తు చేశాడు. అలాంటి విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు స్కాలర్‌షిప్ లభించడమనేది చాలా గొప్ప విషయమని అన్నాడు.

## పర్యాటకుల వీసాకు అమెరికా పర్మిషన్




అగ్రరాజ్యం అమెరికాను సందర్శించేందుకు వచ్చే పర్యాటకుల వీసా అపాయింట్‌మెంట్స్‌ను అమెరికా కాన్సులేట్ పునరుద్ధరించింది. గతకొంతకాలంగా నిలిపివేసిన టూరిస్ట్ వీసాల అపాయింట్‌మెంట్స్ ను తిరిగి ప్రారంభిస్తు న్నట్లు అమెరికా ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని యూఎస్ ఎంబసీ కీలక ప్రకటన చేసింది. “2022 సెప్టెంబరులో రొటీన్ ఇన్ పర్సన్ టూరిస్ట్ వీసా అపాయింట్‌మెంట్‌లను పునఃప్రారంభిస్తున్నాము. గతంలో షెడ్యూల్ చేసిన ప్లేస్‌హోల్డర్లు ఇప్పుడు రద్దు చేయబడ్డాయి. ప్లేస్‌హోల్డర్ అపాయింట్‌మెంట్‌లు రద్దు చేయబడిన దరఖాస్తుదారులు ఇప్పుడు సాధారణ అపాయింట్‌మెంట్‌లను బుక్ చేసుకోవడానికి షెడ్యూలింగ్ సిస్టమ్‌లోకి మళ్లీ లాగిన్ అవ్వొచ్చు” అని రాయబార కార్యాలయం తన ప్రకటనలో పేర్కొంది. ఇక ఈ ప్రకటనతో యూఎస్‌లో ఉంటున్న తమవారిని కలిసేందుకు చాలారోజులుగా ఎదురుచూస్తున్న వేలాదిమందికి ఉపశమనం లభించింది. ఇదిలాఉంటే.. ఇప్పటివరకు టూరిస్ట్ వీసాలు పరిమిత సంఖ్యలోనే జారీ అవుతున్నాయి. మహమ్మారి విజృంభణ నేపథ్యంలో వీసాల జారీని భారత్‌లోని యూఎస్ ఎంబసీలతో పాటు అన్ని కాన్సులేట్ కార్యాలయాలు పరిమితం చేశాయి. ఇక గడువు ముగిసిన వీసాల రెన్యూవల్‌కు డ్రాప్ బాక్స్ విధానంలో అనుమతిస్తున్నారు.

# డాలస్‌లో విజయవంతమైన యోగా కార్యక్రమం



డాలస్‌లో ‘ట్రైన్ లైక్ ఏ హిమాలయన్ యోగి’ యోగా శిక్షణా కార్యక్రమం అద్భుతంగా జరిగింది. తానా డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచం అంతా కరోనా, ఆర్థిక మాంద్యంలో కొట్టమిట్టాడు తుందన్నారు. ఈ తరుణంలో ప్రవాస భారతీయులు ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవడంలో యోగా కార్యక్రమం దోహదపడుతుంద న్నారు. తానా బృందం సహాయ సహకారా లతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. యోగా వలన ఆరోగ్యంతో పాటు, మనోధైర్యం, రోగనిరోధక శక్తి వంటి పలుప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. యోగా గురువు చుక్కపల్లి కిరణ్‌ను డాలస్ తీసుకురావడంలో సహాయ సహకారాలు అందించిన సుబ్బారాయ చౌదరి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చుక్కపల్లి కిరణ్‌ను వేదిక మీదకు ఆహ్వానించారు. కిరణ్ చుక్కపల్లి.. యోగా అంటే ఏమిటి, ఎలా మనతరం వారికి వచ్చింది అనే విషయాలను చెప్పారు. గత 1400-1500 సంవత్సరాల క్రితం ఎందరో మన భారత దేశంపై దండయాత్ర, పరిపాలన సాగించినా మన ఋషులు, గురువులు ఈ యోగా అర్ట్ ఫాంను సంరక్షించారన్నారు. అదృష్టవశాత్తు గురు పరంపర వలన తనకు హిమాలయాల్లో గురువుల సహకారంతో నేర్చుకునే అవకాశం దక్కిందన్నారు. ఇది తన పూర్వజన్మ సుకృతంగా పేర్కొన్నారు. యోగా ప్రక్రియ చాలా క్లిష్టమైనది తెలిపారు. గురువు సమక్షంలో సరియైన పద్దతి లో నేర్చుకుంటే మంచి సత్ఫలితాలు వుంటాయని చెప్పారు. తనను చాలా మంది ‘మీరు ఏరకమైన యోగి హఠ యోగా లేక అష్టాంగ యోగా అని ప్రశ్నించారు’ అని అన్నారు. కానీ దానికి సమాధానం చాలా క్లిష్టమైనదని అన్నారు. నిజానికి హఠ యోగి కావాలంటే అంత సులువు కాదన్నారు. ఈ ఆధునికి చరిత్రలో అలాంటి పట్టు సాధించిన వారు అరుదు అని అన్నారు.

హఠ యోగ చాలా క్లిష్ట మైనదని, దానికి సరళీకృతమైన సంస్కరణ అయిన ‘అష్టాంగ యోగ’ను పతాంజలి మహర్షి మనకు అందించినట్లు చెప్పారు. అన్ని గ్రంథాల సారం స్థిరం, సుఖం, ఆసనం అని.. యోగా ద్వారా ఇది సాధ్యం అవుతుందని చక్కగా అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం విన్యాస ఆసనాలు (అధర్ముఖ) , శ్వాస ప్రక్రియ మెళుకువలను సభికులు నేర్పించారు. ఈ సందర్భంగా తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ చుక్కపల్లి కిరణ్‌కు గారికి తానాతో మంచి అనుభందం ఉందన్నారు. ఆయన అరకు ప్రాంతంలోని గిరిజన ప్రజలకు చేస్తున్న సేవ చాలా గొప్పది అని చెప్పారు. తానాతో యోగా కార్యక్రమం చేపట్టినందుకు చుక్కపల్లి కిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి, తానా కార్యవర్గ బృందం కిరణ్ చుక్కపల్లిని ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో కిరణ్ చుక్కపల్లి.. తానా వారికి ధన్యావాదాలు తెలియజేసి, ప్రత్యేకంగా తాను అమెరికా రావడానికి రాజేష్ అడుసుమిల్లి సహకారం అందిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. థింక్ పేచె సంస్థతో కలిసి పని చేస్తున్న కొప్పెల్ హైస్కూల్ విద్యార్థులను సభకు పరిచెయం చేసి వారిని అభినందించారు.

డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, కమ్యూనిటీ ఎట్ లార్జ్ సభ్యులు లోకేష్ నాయుడు,ఫౌండేషన్ కోశాధికారి కాంత్ పోలవరపు, కోశాధికారి అశోక్ కొల్లా, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, వెంకట్ బొమ్మ, దిలీప్, లక్ష్మి పాలేటి, దీప్తి సూర్యదేవర, రాజేష్ చుక్కపల్లి మరియు తానా డాలాస్ టీం తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు అట్లాంటా నుంచి డాలస్ రావడం ఆనందదాయకం అన్నారు. వారికి పుష్పగుచ్ఛం, దుశ్శాలువతో సత్కరించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు.. ఇలా డాలస్ టీం అందరితో కలిసి ఇక్కడ కార్యక్రమాలలో పాల్గొనడం ఆనందంగా ఉందని.. తానా టీంలోని సభ్యులు అందరు కలిసి One Team లా చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా కార్యవర్గ బృందం శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, రాజేష్ అడుసుమిల్లి, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, వెంకట్ బొమ్మ, దిలీప్, సుధీర్ చింతమనేని, లక్ష్మి పాలేటి, దీప్తి సూర్యదేవర, రాజేష్ చుక్కపల్లి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ‘ట్రైన్ లైక్ ఏ హిమాలయన్ యోగి’ కార్యక్రమం చేపట్టడానికి సహకరించిన కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు తానా డాలాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ సాంస్కృతిక కళాసారథి రెండేళ్ల ప్రయాణం”



సింగపూర్ తెలుగు సౌరభాలను విశ్వవ్యాప్తంగా విరజల్లుతూ సింగపూర్‌లో నిక్షిప్తమైన తెలుగు సాహితీ సంపదను, కళాకారులను, సాహితీ వేత్తలనూ వెలుగులోకి తెస్తూ, ఎందరో తెలుగు ప్రముఖుల ప్రశంసలు పొందిన సంస్థ “శ్రీ సాంస్కృతిక కళాసారధి”. ఈ సంస్థ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, కార్యవర్గ సభ్యులందరూ కలిసి “మా రెండేళ్ల ప్రయాణం” పేరుతో ఓ కార్యక్రమాన్ని ఇటీవల నిర్వహించారు. .సాంకేతికపథంలో నడుస్తూ ప్రాచీన తెలుగు సంస్కృతి, ఆధ్యాత్మిక, కళారంగాలకు చెందిన విన్నూత్న కార్యక్రమాలను ప్రపంచ నలుమూలలకూ చేరేలా నిర్వహించడం ఈ సంస్థ ప్రత్యేకత. సింగపూర్‌లో ‘తెలుగు’ అనగానే ప్రపంచం మొత్తం తలచుకునే పేరు ‘శ్రీ సాంస్కృతిక కళాసారధి’. అతి స్వల్ప కాలంలోనే అంతటి స్థానం సంపాదించిం దంటే దానివెనుక ఎంత నిబద్ధత, ఎంత కృషి ఉందో అందరూ తెలుసుకునేలా సంస్థ ప్రధాన కార్యవర్గ సభ్యుల అంతరంగాలను ఆవిష్క రించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు కవుటూరు రత్నకుమార్, కార్యవర్గ సభ్యులు రాధిక మంగిపూడి, ఊలపల్లి భాస్కర్, చామిరాజు రామాంజనేయులు ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాలను నిర్వహించడం వెనుక తమ కృషి, ఎదుర్కొన్న సవాళ్లు, రూపకల్పన విధానం, సాంకేతిక ఇబ్బందులు గురించిన ఎన్నో విషయాలను అందరితో పంచుకున్నారు. తమ రెండేళ్ల ప్రస్థానంలో సంస్థను కలుపుకొని ప్రోత్సహించిన వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, వంశీ ఇంటర్నేషనల్, తానా, మలేషియా తెలుగు సంఘం, రాష్ట్రేతర తెలుగు సమాఖ్య, వీధి అరుగు నార్వే, దక్షిణాఫ్రికా తెలుగు సంఘం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మొదలైన ప్రపంచవ్యాప్త సంస్థలకు, వారి నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫిలడెల్ఫియా కన్వెన్షన్ సెంటర్‌లో తానా బృందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభల వేదిక ఫిలడెల్ఫియా నగరంలోని పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌ను తానా నాయకత్వం, కమీటీ సభ్యులు సందర్శించారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, మహాసభల సమన్వయకర్త పొట్లూరి రవి నాయకత్వంలోని తానా బృందం కన్వెన్షన్ సెంటర్ ప్రతినిధులు రస్సెల్ క్రైస్, ఆంథోనీ నెల్సన్ తో సంప్రదింపులు జరిపారు. సమావేశం తర్వాత మహాసభలు జరిగే కన్వెన్షన్ సెంటర్‌ను తానా నాయకులు సందర్శించారు. కన్వెన్షన్ సెంటర్లో ఉన్న సదుపాయాలు, సౌకర్యాలను తెలుసుకున్నారు. అమెరికా తూర్పు తీరంలో (ఈస్ట్ కోస్ట్) లో అన్ని సౌకర్యాలతో అందరికీ అందుబాటులో ఉన్న పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో జులై 7 నుండి 9 వరకు నిర్వహించే 23వ తానా మహాసభలని తానా నాయకత్వం, స్థానిక తెలుగు ప్రజలు, దాతల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు తెలిపారు. తానా మహాసభల కోఆర్డినేటర్ పొట్లూరి రవి పెన్సిల్వేనియా కన్వెన్షన్ సెంటర్‌లో ఉన్న ఏర్పాట్లను తానా నాయకుల బృందానికి వివరించారు. కార్యక్రమానికి హాజరైన తానా ప్రతినిధులకు తానా మిడ్ అట్లాంటిక్ రీజినల్ కోఆర్డినేటర్ సునీల్ కోగంటి ధన్యవాదాలు తెలిపారు. తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శ్రీనివాస్ లావు, లక్ష్మీ దేవినేని, జనార్దన్ నిమ్మలపూడి తానా కమ్యూనిటీ సర్వీస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీలు విద్యాధర్ గారపాటి, శ్రీనివాస్ ఓరుగంటి, తానా న్యూ జెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ వంశి వాసిరెడ్డి, టిటిఎ ఉపాధ్యక్షులు, సురేష్ రెడ్డి వెంకన్నగారి, తానా నాయకులు హరీష్ కోయ, రవి మందలపు, సతీష్ తుమ్మల, శ్రీ అట్లూరి, శ్రీ చౌదరి, స్వాతి అట్లూరి, రాహుల్ ఎర్రా, హరి మోటుపల్లి, వెంకట్ చిమ్మిలి, శశిధర్ జాస్తి, లక్ష్మి అద్దంకి, శ్రీలక్ష్మి కులకర్ణి, వెంకట్ సింగు, వెంకట్ ధనియాల, శ్రీనివాస్ భరతవరపు, శ్రీనివాస్ కాశీమహంతు, హరనాథ్ దొడ్డపనేని, నాయుడు మోటుపల్లి, గుంటూరు మాజీ జడ్పీ చైర్మన్ పాతూరి నాగభూషణం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# డల్లాస్‌లో తానా స్కూలు బ్యాగుల పంపిణీ




తానా బ్యాక్‌ప్యాక్ వితరణ కార్యక్రమాన్ని డల్లాస్‌లో తానా ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన ఆధ్వర్యాన, ప్రస్తుత తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి సారథ్యంలో నిర్వహించారు. స్థానిక యూలెస్ లోని హెచ్ఇబి పాఠశాలలో 200 మందికి పైగా పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు అట్లాంటా నుంచి డల్లాస్ కు వచ్చి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా వుందని, సతీష్ కొమ్మన తెలియజేశారు. తానా డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలతో అన్ని సంస్థలతో కలసి పనిచేసేందుకు తానా ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, రాబోయే కాలంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మరియు తానా బృందం సహకారంతో మీ ముందుకు వస్తామని, అందరు తానా నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. స్కూల్ సూపరింటిండెంట్ డా. జో హ్యారింగ్టన్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తానా వారు స్కూలు వారికి అందిస్తున్న సహాయాన్ని అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా పూర్వాధ్యక్షులు డా. నవనీతకృష్ణ ప్రారంభించిన బ్యాక్ పాక్ కార్యక్రమం అమెరికా దేశం అంతటా మంచి ప్రజాదరణ పొందింది అన్నారు. మేము ఈ దేశంలో చాలా కాలం నుంచి నివశించడానికి అవకాశం కల్పించిందని, అటువంటి సదవకాశం కల్పించిన ఈ దేశ సమాజానికి తిరిగి ఏదైనా ఇవ్వాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని, అలాగే తానా ఫౌండేషన్, తానా టీం స్క్వేర్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అమెరికా, ఇండియా లో చేపడుతోందని తెలియజేసారు. తానా వారికి ఈ అవకాశం ఇచ్చిన స్కూల్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తానా డాలాస్ టీం సతీష్ కొమ్మన, లోకేష్ నాయుడు కొణిదల, డా. ప్రసాద్ తోటకూర, శ్రీకాంత్ పోలవరపు, అశోక్ కొల్లా, మురళి వెన్నం మరియు స్థానిక తానా సభ్యులు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. తానా కోశాధికారి అశోక్ కొల్లా మాట్లాడుతూ, బ్యాక్ ప్యాక్ కార్యక్రమం డాలస్‌తో పాటు , అమెరికా అంతట పలునగరాలలో కూడ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు ఆనందంగా వుందని, ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను తానా ద్వారా నిర్వహిస్తామని చెప్పారు. డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, డా. నవనీతకృష్ణ ప్రారంభించిన ఈ కార్యక్రమం నిరాటంగా కొనసాగడం చాలా సంతోషంగా వుంది అన్నారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా కార్యవర్గ బృందం శ్రీకాంత్ పోలవరపు, లోకేష్ నాయుడు, చినసత్యం వీర్నపు, నాగరాజు నలజుల, డా. ప్రసాద్ తోటకూర, చంద్ర పోలీస్, ప్రమోద్ నూతేటి, లెనిన్ వీరా, వెంకట్ బొమ్మ, దిలీప్, సుధీర్ చింతమనేని, పరమేష్ దేవినేని తదితరులు విరాళాలు

# చికాగోలో మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్ 'మీట్ అండ్ గ్రీట్'



అమెరికా పర్యటనకు వచ్చిన మాజీ డిప్యూటీ స్పీకర్, మంత్రివర్యులు మండలి బుద్ధ ప్రసాద్ చికాగో నగరానికి వచ్చినప్పుడు ఆయనను గౌరవిస్తూ ఎన్నారై టీడీపీ అమెరికా కోఆర్డినేటర్ కోమటి జయరాం పర్యవేక్షణలో స్థానిక టీడీపీ నాయకులు హేమ కానూరు ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో టీడీపీ అభిమానులు, ప్రవాసాంధ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి యుగంధర్ యడ్లపాటి అధ్యక్షత వహించారు. మురళి మేరుగ శాలువాతో బుద్ధ ప్రసాద్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ అభిమానులను ఉద్దేశిస్తూ వర్తమాన రాజకీయాలతో పాట తెలుగు జాతి వైభవాన్ని గుర్తు చేశారు. అనేక మంది ప్రముఖులు, అన్న నందమూరి తారక రామారావు హయాంలో తెలుగు జాతికి లభించిన గుర్తింపు నుంచి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన అభివృద్ధి వరకు ప్రస్తావించడం జరిగింది. తెలుగు జాతి ఔనత్యాన్ని కాపాడు కోవాల్సిన ఆవశ్యకతను, గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ అభివృద్ధి పథంలో నడిపించగల నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నారై టీడీపీ చికాగో ప్రతినిధులు రవి కాకర, చిరంజీవి గల్లా, కృష్ణ మోహన్, హను చెరుకూరి, శివ త్రిపురనేని, వినోజ్ చనుమోలు, రఘు చిలుకూరి, కిషోర్ త్రిపురనేని, పవన్ నల్లమల్ల తదితరులు సమన్వయపరిచి విజయవంతం కావడంలో తోడ్పడ్డారు.

# శాన్ హోసే నగరంలో ఆకట్టుకున్న శివపదం

కాలిఫోర్నియాలోని శాన్ హోసే నగరంలో ఆదివారం జులై 31న శివపదం నృత్యరూపకం "కాశి సందర్శనం" కనులపండువగా జరిగింది. బ్రహ్మశ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మ తెలుగు, సంస్కృత భాషలలో రచించిన వెయ్యికిపైగా శివపదాలు నుంచి కాశి సందర్శనంలోని ఏకాదశ శివపదం కీర్తనలకు మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరాం, మల్లాది రవికుమార్, అనుములయోష, గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ తదితరులు సంగీతం సమకూర్చి గానం చేసారు. కాలిఫోర్నియాలో కాశి సందర్శనం – శివపదం నృత్యరూపకం కాశీలో వర్ణించే 11 సంస్కృత కీర్తనలను ఎంపిక చేసుకొని, శాన్ హోసేకి చెందిన సునీత పెండెకంటి, ఛిదిష మొహంత్యె, మాధవి, చందన వేటురి, దీపన్విత సేనుగుప్త, వాసుదేవన్ ఇయంగర్, రాజేష్ చావలి, శివ ఛొక్రబొర్త్య గురువుల శిష్యబృందం 6 భారతీయ నృత్య శైలుల్లో, 55 మంది ప్రవాస నృత్యకళాకారులు ప్రదర్శించారు.





ప్రతి నృత్యం ముందు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యక్ష వ్యాఖ్యానం చేయడం ఒక చారిత్రాత్మకమైన ఘట్టమని నిర్వాహకులు తెలిపారు. 500 మందికి పైగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించి కాశి పట్టణాన్ని సందర్శినట్టుగా అనుభూతిని పొందారు. ఇంకా ఎంతో మంది పలుదేశాలనుండి అంతర్జాలం ద్వారా వీక్షించి కాశి వెళ్ళిన ఆత్మానుభవంలో మైమరచిపోయారు. కాలిఫోర్నియాలో కాశి సందర్శనం శివపదం నృత్యరూపకం కర్నాటక సంగీతానికి కథక్, ఒడిసి.. హిందుస్తాని సంగీతానికి కూచిపూడి, భరతనాట్యం శైలిలో ప్రదర్శించడం అందరిని ఆకట్టుకున్నాయి. చివరగా జయ జయ జయ గంగే అనే శివపద కీర్తనతో, నృత్య కారులు, షణ్ముఖ శర్మతో పాటుగా, ఈ కాశి సందర్శనం నృత్యరూపకాన్ని రూపుదిద్దిన సూత్రదారులు వాణి, రవిశంకర్ గుండ్లాపల్లి దంపతులు గంగా మాతకు దీపాలతో హారతి ఇచ్చి నిత్యం కాశీలో జరిగే గంగా హారతి దృశ్యాన్ని అద్భుతంగా కళ్ళకి కట్టినట్టు చూపించి హాల్ అంతా శివమయం చేసారు. కంచి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి వారి దివ్య ఆశీస్సులతో ప్రారంభించిన "నో యువర్ రూట్స్ (ధర్మమూలం)" సంస్థ, అంతర్జాతీయ శివపదం నిర్వాహణ బృందం వారు కలిసి శివపదం సృష్టికర్త అయిన బ్రహ్మశ్రీ డా. సామవేదం షణ్ముఖశర్మకు "శివపద చింతామణి" అన్న బిరుదును సమర్పించారు. అమెరికాలో కాశిని చూపించిన వాణి గుండ్లాపల్లిని "శివపదాంకిత" అన్న ప్రశంసా బిరుదుని, ఋషిపీఠం తరుపున ఇచ్చి సత్కరించారు.

# ఆగిపోయిన 6సంవత్సరాల సినిమా...
# నేడు మళ్ళీ ప్రారంభం



ఎప్పుడో ఆరు సంవత్సరాల క్రితం తమిళ స్టార్ హీరో విక్రమ్ తో సినిమాని ప్రారంభించి పలు కారణాల వల్ల నిలిచిపోయిన చిత్రానికి మళ్ళీ ఇప్పుడు మోక్షం లభించింది. ఈ చిత్రం మళ్ళీ ప్రారంభం కానుందని ఈ చిత్ర దర్శకుడు గౌతమ్ మీనన్ హింట్ ఇచ్చారు . ఈ సినిమాకి టైటిల్ కూడా ఎనౌన్స్ చేశారు అప్పట్లో. అదే స్పై ఫిల్మ్ ధృవ నచ్చతిరమ్ .ఈ చిత్రంలో హీరోయిన్లుగా గ్లామర్ బ్యూటీలు రితూ వర్మ, ఐశ్వర్యా రాజేష్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆర్ పార్తిబన్, సిమ్రాన్, దివ్యదర్శిని, వినాయకన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. 2016లోనే సినిమా సెట్స్ పైకి వెళ్లింది. అప్పటికే దాదాపు ఏడు దేశాల్లో చిత్రీకరణను పూర్తి చేశారు. కానీ తర్వాత ఆర్థిక సమస్యల కారణంగా సినిమాను తాత్కాలికంగా నిలిపేశారు. తాజాగా గౌతమ్ మీనన్ ఈ చిత్రంపై స్పందించారు. ఈ సందర్భంగా చియాన్ విక్రమ్, గౌతమ్ మీనన్ కలిసి ఉన్న కొన్ని ఫొటోలను అభిమానులతో పంచుకున్నాడు. అలాగే 'ధృవ నచ్చతిరమ్' సినిమాపైనే హింట్ వదిలారు. ఈ క్రేజీ కాంబో పిక్స్ ను పంచుకుంటూ 'నక్షత్రాలు సమలేఖనం అవుతాయి' అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. దీంతో వీరిద్దరి కాంబినేషన్ లో మొదలై ఆగిన సినిమాను రీషూట్ చేసేపనిలో ఉన్నట్టు ఇండైరెక్ట్ గా హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. 2018లోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఆర్థిక పరిస్థితులు, కరోనా నేపథ్యం, చియాన్ విక్రమ్ ఇతర సినిమాలకు సమయం కేటాయించడం వంటి వాటితో సినిమా ఆలస్యమవుతూనే వచ్చింది. తాజాగా గౌతమ్ మీనన్ పోస్ట్ తో తమిళ ప్రేక్షకులు, విక్రమ్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పాపులర్ డైరెక్టర్ కాంబినేషన్ లో వస్తున్న ఈ చిత్రంపై అప్డేట్స్ ను త్వరగా అందించాలని కోరుతున్నారు.

మధ్యలో ఆగిపోయిన ఈ చిత్రం మళ్ళీ పూర్తయి విడుదల అవ్వాలని పలువురు కోరుకుంటున్నారు.



# ప్రభాస్
# డిమాండ్ తగ్గడం లేదు..
## ఫ్లాప్ సినిమా వచ్చినా...

టాలీవుడ్‌లో హీరోగా ఉన్న ప్రభాస్ తన పాన్ ఇండియా సినిమాలతో నేడు గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. ఇప్పుడు ఒక్కొక్క సినిమాతో ప్రభాస్ స్టార్ డమ్ పెరిగిపోతోందే తప్ప తగ్గడం లేదు. మధ్యలో ఫ్లాప్‌లు వచ్చినా అతని డిమాండ్ క్రేజీ మాత్రం తగ్గడం లేదు. రాధే శ్యామ్ పరాజయం ఇలాంటిదే. ఈ పరాజయం అతని బ్రాండ్‌పై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఎందుకంటే ప్రభాస్ ఇప్పుడు ఒక్క గ్లోబల్ స్టార్.. ఇక ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఇప్పటికే భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌ల అద్భుతమైన లైనప్ ఉంది. ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో సాలార్, ఓం రౌత్ దర్శకత్వం వహించిన పిరియాడిక్ మూవీ ఆదిపురుష్, నాగ్ అశ్విన్ తెరకెక్కించనున్న ప్రాజెక్ట్ కే వంటి చిత్రాలలో కనిపించనున్నాడు. ఈ సినిమాలన్నీ భారీ బడ్జెట్‌తో రూపొందుతుండడంతో సహజంగానే ఈ సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి.

ఆదిపురుష్ చిత్రాన్ని 2023 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ పౌరాణిక నాటకం మొత్తం 3డిలో విడుదల కానుంది. ఈ వార్త సినిమా ప్రేమికులందరినీ, ప్రభాస్ డై హార్డ్ ఫ్యాన్స్ ని ఎంతో ఉత్తేజపరిచింది. అయితే ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే పూ-ర్తయింది. ఓం రౌత్ సినిమాను త్వరగా పూర్తి చేయడానికి ఎక్కువ సమయాన్ని వృథా చేయలేదు. హాలీవుడ్‌కు చెందిన వీఎఫ్ఎక్స్ టెక్నీషియన్లు ఈ చిత్రానికి గ్రాండ్ లుక్ ఇస్తున్నారు.కాగా, ఈ మూవీ విడుదలకు ముందే భారీ రికార్డు సృష్టించింది. నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ హక్కులను అన్ని భాషలకు కలిపి 250 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుందని వార్త.



# సమంత, పూజా హెగ్డే

## సినిమాల నిర్మాతలు

పూజా హెగ్డే తాజాగా నటిస్తున్న బాలీవుడ్ సినిమాలు ఆమెకు ప్రేక్షకుల్లో ఉన్న ఆదరణను మ-రోసారి తెలియజేయనున్నది. ఆమె నటించిన సినిమాలు బి-టౌన్ లో విడుదలకు సిద్దంగా ఉన్నాయి. సల్మాన్ ఖాన్‌తో "కభీ ఈద్ కభీ దీపావళి".. రణవీర్ సింగ్‌తో రోహిత్ శెట్టి సర్కస్ త్వరలో విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇవి కాకుండా ఆమెకు అనేక సౌత్ ప్రాజెక్ట్ లు, కొన్ని ప్రకటించని బాలీవుడ్ ప్రాజెక్ట్ లు కూడా ఉన్నాయి.  మధ్య ఐటెం సాంగ్ లో నటించి అందరినీ ఉర్రూతలూగించింది సమంత. తన లవ్ అండ్ మ్యారేజీ బ్రేకప తర్వాత నటిగా మరింత బిజీ అయిపోయింది ఈ అమ్మడు. ఇప్పుడు కొన్ని బాలీవుడ్ ప్రాజెక్ట్ లకు సిద్ధమవుతోంది. ఈ అమ్మడు నటించిన "యశోద" వచ్చే నెల ఆగస్ట్ లో విడుదలకు సిద్ధంగా ఉంది. ఇది ఫిక్షన్ థ్రిల్లర్ గా అందరినీ అలరిస్తుందని చెబుతున్నారు

# మాచర్ల నియోజకవర్గం...

యంగ్ హీరో నితిన్ తాజాగా నటించిన చిత్రం మాస్, కమర్షియల్ ఎంటర్ టైనర్ చిత్రం'మాచర్ల నియోజకవర్గం. శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై సుధాకర్ రెడ్డి, నికితారెడ్డి ఈ చిత్రాన్ని భారీ ఖర్చుతో నిర్మించారు. చిత్రానికి ఎమ్.ఎస్.రాజశేఖర్ రెడ్డి దర్శకత్వం వహించారు. కృతి శెట్టి, కేథరిన్ థ్రెసా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో అంజలి స్పెషల్ సాంగ్‌లో నటించింది. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెంచాయి. దానికి తోడు ప్రమోషన్స్ కూడా గ్రాండ్‌గా నిర్వహించడంతో 'మాచర్ల నియోజకవర్గం'పై బజ్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య ఆగస్ట్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.



# 'లైగర్'



హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ పూరీ జగన్నాథ్‌ల పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'లైగర్' ఆగస్ట్ 25న విడుదల కానుంది. పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్, కరణ్ జోహర్, అపూర్వ మెహతా సంయుక్తంగా సినిమాను తెరకెక్కించారు. సీనియర్ నటి రమ్యకృష్ణ అందం, నటన, అభినయం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నీలాంబరిగా.. శివగామిగా.. ఇలా ఏ పాత్రలోకైనా పరకాయ ప్రవేశం చేసి ఆ క్యారెక్టర్‌కే కొత్త అర్థం తీసుకొస్తుంది. ఒకప్పుడు స్టార్ హీరోలందరితో నటించి సూపర్ హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకున్న రమ్యకృష్ణ ప్రస్తుతం ప్రాధాన్యత గల పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తోంది. బాహుబలిలో శివగామిగా అలరించిన రమ్య కృష్ణ 'బంగార్రాజు', 'రొమాంటిక్' సినిమాల్లో కీలక పాత్రల్లో సందడి చేసింది. తాజాగా డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగ్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లైగర్' మూవీలో మరో పవర్‌ఫుల్ పాత్రతో ముందుకు వస్తోంది.  లెజెండరీ బాక్సర్ మైక్ టైసన్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా మంచి అంచనలాతో క్రేజీ కాంబినేషన్‌తో మీ ముందుకు వస్తోంది.


SAMOOHA
PROJECTS PVT LTD
SAMOOHA GOLDEN GATE
PHARMA CITY, HYDERABAD
HYDBAD
PHARMA CITY
Our Projects
SAMOOHA
GREEN PHARMA ONE
SAMOOHA
PHARMA VALLEY
SAMOOHA
GOLDEN GATE
SAMOOHA
PHARMA VILLAGE
SAMOOHA
VAARI SONTHILLU
SAMOOHA
PHARMA AVENUE
CONTACT
040 42613261
www.samoohaprojects.com

# ప్రకృతి ఒడిలో సేదతీర్చే త్రిపుర ఫామ్ లాండ్ " ఇన్ లాండ్




రియల్ ఎస్టేట్ రంగంలో విజయాలను అందుకున్న కంపెనీల్లో ఒకటిగా కస్టమర్ల అంచనాలకు అనుగుణంగా ప్రాజెక్టులను చేపట్టడంలో విజయాన్ని సాధించిన త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ వారు తమ తాజా ప్రాజెక్టులో ఫామ్‌లాండ్ అమ్మకాలను మొదలు పెట్టారు. ఇన్‌లాండ్ పేరుతో ఫామ్‌లాండ్ అమ్మకాలను త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభించింది.

నిజామాబాద్ హైవే చేగుంట వద్ద ఫామ్‌లాండ్‌ను కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా తయారు చేసి విక్రయిస్తోంది. ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా ఈ స్థలం ఉండటం వల్ల భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని కంపెనీ చెబుతోంది. 400 ఎకరాలు 1770కిపైగా ప్లాట్లు అమ్మకాలకు సిద్ధంగా ఉన్నాయి. స్థలమంతా పెన్సింగ్‌తో పటిష్టమైన రక్షణను ఏర్పాటు చేశారు.

ప్రకృతి ఒడిలో సేదతీరేలా ఈ ఫామ్‌లాండ్ ప్రాంతం కనిపిస్తుంది. అద్భుతమైన కనెక్టివిటీతో ఉన్న త్రిపుర ఇన్‌ల్యాండ్ హైదరాబాద్‌కు సమీప వ్యవసాయ భూములు. వారాంతపు వ్యవసాయం మరియు సమీకృత వ్యవసాయ అనుభవాన్ని మీకు కలిగిస్తుంది. ఆ అనుభవాన్ని మీరు పొందాలంటే త్రిపుర ఇన్‌ల్యాండ్ భూములను సందర్శించండి. అందాలను ఆస్వాదించండి. ప్రకృతిని పెంపొందించుకోండి మరియు మీ పిల్లలకు గ్రామీణ ప్రాంతాలను ఎలా ఆనందించాలో నేర్పండి.

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ సమీపంలో వ్యవసాయ భూమిని సొంతం చేసుకోవాలనుకున్నవారికి అవకాశాన్ని ఈ త్రిపుర కన్‌స్ట్రక్షన్స్‌వారు కల్పిస్తున్నారు. హైదరాబాద్‌లోని త్రిపుర వెంచర్స్ నుండి వ్యవసాయ భూములను కొనడం ఉత్తమ పెట్టుబడి అవకాశాలలో ఒకటిగా కంపెనీ వాళ్ళు పేర్కొంటున్నారు. మీ రియల్ ఎస్టేట్ పెట్టుబడి పుష్కలంగా అభివృద్ధితో కూడిన గ్రోత్ కారిడార్‌లో ఉంది. త్రిపుర ఇన్లాండ్ నేషనల్ హైవే 44కి ఆనుకుని నార్సింగికి సమీపంలో ఉంది. సమృద్ధిగా నీరు, సహజ పోషకాలు అధికంగా ఉండే నేల, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, వ్యవసాయానికి సులభంగా చేరుకోవడం వంటి వనరులతో కూడిన భూమిలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్ట్ పండ్ల తోటల స్థిరమైన వ్యవసాయం భూములు కావడం వల్ల మీ పెట్టుబడికి ఆదాయం కూడా లభించవచ్చు. శాంతియుత మరియు కాలుష్య రహిత వాతావరణంలో ఉన్న ఈ ప్రాంతం అందరికీ ఎంతగానో నచ్చుతుంది. నివాస పరిమితులకు దగ్గరగా ఉన్నందున, మీరు ఎప్పుడైనా మీకు నచ్చిన అందమైన ఫామ్‌హౌస్ నిర్మాణానికి వెళ్లవచ్చు. గడపవచ్చు. మీరు మీ వ్యవసాయ భూమిని రెసిడెన్షియల్ ప్లాట్‌గా మార్చుకునే అవకాశం ఉందని కంపెనీ నిర్వాహకులు పేర్కొంటున్నారు.

Plot No - 1106/1, 1st floor,
Rd Number 36,
Opp. Pedamma Thalli Temple Main gate,
Jubilee Hills, Hyderabad,
Telangana 500033
Email : info@tripuraconstructions.com
sales@tripurarealestates.com
website: www.tripuraconstructions.com

ఎన్నో సదుపాయాలు...

మేడ్చల్‌కు 51 కి.మీటర్ల దూరంలో ఈ స్థలం ఉంది. చేగుంట నుంచి 9 కి.మీ దూరంలో ఈ స్థలం ఉంది. ఈ ఫామ్‌లాండ్‌లో ఎన్నో సదుపాయాలను కూడా కల్పించారు. బోటింగ్, క్లబ్ హౌజ్, స్విమ్మింగ్ పూల్, డ్రైవ్ ఇన్, స్పోర్ట్స్ విలేజ్, రిసార్ట్, చిన్నారులకు ప్రత్యేక ఆటస్థలం, ఫంక్షన్లు, పార్టీలు చేసుకునేందుకు ప్రత్యేక హాల్, యోగ, మెడిటేషన్ హాల్, వాస్తు ప్రకారం లే ఔట్లు, 3 సంవత్సరాలు ఉచిత మెయింటెనెన్స్ సౌకర్యం, బిటి రోడ్లు, డ్రిప్ ఇరిగేషన్, తగినంతగా భూగర్భజలాలు, మామిడి, జామ చెట్ల పెంపకం, లే ఔట్ ఫెన్సింగ్, ఆర్గనిక్ వ్యవసాయం చేసుకునే సౌకర్యం వంటివి ఈ ప్రాజెక్టులో మీకు కనిపిస్తాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర వివరాలకు ఫ్లయర్‌ను చూడండి.

NCC Urban

30+ years of Delivering Excellence

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

# NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township
with gated community


## 6 Blocks are Handed Over. 7th Block is Ready to Handover.
## Few Flats are available in Block-8 to 12

3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors

Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities

**Premium Blocks - 9 & 10 with 3380sft units**





**All set and ready.
Few flats just left for you
for a Grandeur Living**

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex



Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: **91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT

TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*



LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

Call : +91 98666 67353